వాషింగ్టన్ తెలుగు సమితి

Washington Telugu Samithi (WATS)





# తెలుగు వాణి

## శ్రీ దుర్ముఖి నామ సంవత్సర


ఉగాది సంచిక - 2016




Swagath
INDIAN GROCERIES
Groceries - Fresh Produce
Food & Chaat - Sweets
10% off
10% off on your purchase
Bring this coupon and get 10% discount
Special Discount Coupon Code: WATS
We also take catering orders
14504 NE 20th St., Suite 101, Bellevue, WA 98007
Ph: 425-214-5800, 425-644-3262; Fax: 425-242-5955
Email: sales@swagathhomefoods.com
/SwagathGroceries

# శ్రీ సద్గురు సాయినాధ పదమార్గం





## పదమార్గము

సద్గురు పాదములపై పడువారు మెండు. ఆ పాదములు
నడుచు మార్గమున నడుచువారు కొందరే.
పాదములపై పడుటకన్నా ఆ పాదముల జాడలను
అనుసరించుట శ్రేష్టమైన పని.
పాదముల ననుసరించి నడుచువారు
తధాగతులై సత్యమును చేరిరి. కేవలము
నమస్కరించువారు అచటనే
యుండిపోయిరి. పాద నమస్కారమునకు
ప్రయోజనము అనుసరణమే. అనుసరణ లేని
నమస్కారములు ఒక ఆచారముగ
మిగిలిపోయి యున్నవి. మార్గమున నడచు బాధ్యతను
స్వీకరించుట వలన నమస్కారమునకు
ప్రయోజనముండును. సద్గురువు
ననుసరించుటలో సమస్తము పరిష్కరింపబడి
తారణ స్థితి లభించును.

- మైత్రేయ మహర్షి

# ఈ సంచికలో


3  శ్రీ సద్గురు సాయి నాథ పద మార్గం

5. మన అధ్యక్షుడి ముందు మాట

7. కార్య వర్గ సభ్యుల  ఉగాది శుభాకాంక్షలు

9. ఉగాది ప్రత్యేకం

11 తెలుగు బడి – చిట్టి చిన్నారులు

16. WATS సంబరాలు

17. WATS తెలుగు బడి

18. అన్వేషణ

19. పద వినోదం

20.  శుభోదయం,  స్నేహమంటే

21. మాతృత్వం అమృతం

22. నేను .... అమ్మని.

23. రాశి ఫలాలు

30. తెనాలి తెలివి

## మన అధ్యక్షుడి నుంచి ముందు మాట



ప్రియమైన వాషింగ్టన్ తెలుగు కుటుంబసభ్యులకు,

అందరికీ దుర్ముఖినామ ఉగాది శుభాకాంక్షలు. ఈ ఉగాది మీకు సకల శుభాలు కలుగజేయాలని మనసారా కోరుకుంటున్నాను. 2016 వాట్స్ కార్యవర్గ సభ్యులుగా మా అందరికీ అవకాశం ఇచ్చి ,మన వాషింగ్టన్ తెలుగు వారికి సేవ చేసే భాగ్యం కల్పించినందుకు మీ అందరికీ మా నమస్సులు. సియాటిల్ లో పెరుగుతున్న తెలుగువారి సంఖ్య దృష్టి లో ఉంచుకుని వాట్స్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంది.

కన్నులపండుగగా ,మునుపెన్నడూ చూడని విధంగా జరిగిన సంక్రాంతి సంబరాలతో 2016 సంవత్సరాన్ని ప్రారంభించటం ఎంతో ఆనందదాయకం. 1300 మందికి పైగా విచ్చేసిన ఈ వేడుకలు దిగ్విజయంగా జరుగటానికి సహకరించిన ప్రతి ఒక్క వాలంటీరుకు పేరు పేరునా నా కృతజ్ఞతలు. ఇక్కడ పుట్టి పెరిగిన పిల్లలకు తెలుగు భాషని పరిచయం చేసి ,మక్కువ పెంచి ,నేర్పించే లక్ష్యంతో ఏర్పడిన వాట్స్ తెలుగు బడి విజయవంతంగా ముందుకు సాగటానికి కృషి చేస్తున్న ప్రతి వాలంటీరుకు మరియు తల్లితండ్రులకు నా నమస్సులు. అలాగే పిల్లలకు కళల పట్ల మక్కువ పెంచే ఉద్దేశ్యంతో సంకీర్తనం అనే కార్యక్రమాన్ని సెప్టెంబర్ నుండి తెలుగుబడితో పాటు మొదలపెట్టదలిచాము. వాలంటీరు చేసే ఉద్దేశ్యం ఉన్నవారు మమ్మల్ని సంప్రదించగలరు. తెలుగు వారు అందరూ ఒక్కచోటికి చేరి ,అరమరికలు మరచి సరదాగా గడపటానికి వాట్స్ ప్రతి ఏడు ఏర్పాటు చేసే క్యాంపింగ్ ఈసారి ఆగష్టు నెలలో జరగబోతుంది. మీ అందరూ వస్తారని ఆశిస్తున్నాను. అలాగే తెలుగు కళలైన కూచిపూడి వంటి నృత్యరీతులని ప్రోత్సహించటానికి కళాంజలి అనే కార్యక్రమం , సంవత్సరాంతంలో దీపావళి వేడుకలు జరుగబోతున్నాయి ,అందరికీ వాట్స్ కార్యవర్గం తరపున ముందస్తు ఆహ్వానం. అలాగే సేవ అనే కార్యక్రమం ద్వారా ఎన్నోసార్లు మేమున్నామంటూ ఎంతో మందికి సాయమందించిన 2015 కార్యవర్గానికి మా కృతజ్ఞతలు . ఇక ముందు కూడా ఇలాంటి సహకారం అందించటానికి మా నూతన కార్యవర్గం ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుంది. అలాగే మా కార్యక్రమాలు నిరాటంకంగా జరుగటానికి సహకరించిన మా పోషకులందరికీ ధన్యవాదలు. మీ అందరి సహకారంతో 2016 సంవత్సరంలో మరిన్ని జనరంజకమైన కార్యక్రమాలు చేపట్టటానికి ఎంతో ఉత్సాహంతో ఎదురు చూస్తున్నాము.

**మీ భాస్కర్ గంగిపాముల**

# మన ఉపాధ్యక్షుడు నుంచి..



”నేను సైతం ప్రపంచఅగ్నికి సమిధ నొకటి ఆహుతిచ్చాను” అన్న నినాదంతో తెలుగువారికి సేవచేయాలనీ, 2009 నుంచి వాషింగ్టన్ తెలుగు సమితిలో సభ్యత్వం తీసుకొని ప్రతికార్యక్రమానికి హాజరుఅవుతూ తెలుగువారికి సేవచేసేభాగ్యం కల్పించిన వాషింగ్టన్ తెలుగు సమితికి హృదయపూర్వక నమస్కారములు.

మనశక్తిమేర నలుగురికి ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో వివిధసంస్థలలో వాలంటీరుగా చేస్తుంటాను. నిస్వార్ధంగా మూడు సంవత్సరాలు సేవ అనంతరం కార్యవర్గంలో సబ్యత్వం కోసం ప్రయత్నిచటం. అదే సంవత్సరం ఎన్నికల ద్వారా సాహిత్యకార్యదర్శిగా (2013 సం॥లో) ఎంపిక అవ్వటంతో  మొదట శ్రీ నవీన్ గోలి గారి కార్యవర్గంలోకి ప్రవేశించటం జరిగినది. ఆతర్వాత 2014 సం॥లో సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీ అనిల్ రెడ్డి గారి  కార్యవర్గంలో పని చేసాను. తరువాత ఒక సంవత్సరంపాటు అనగా 2015 సం॥లో తెలుగుబడి సేవకర్తగా పని చేసి, కార్యవర్గంకు దూరంగా ఉన్నాను. నేను తెలుగుబడి చెబుతున్నంత సేపు పిల్లలతో ఎంతో సంతోషంతో, ఈ ప్రపంచంతో ఏసంబంధం లేకుండా గడుపు తుంటాను.  ఎంతో మంది తెలుగుబడి సేవకర్తలను తయారుచేసే అవకాశం కూడా నాకు లభించినది. ఎంతోమంది నిస్వార్ధ సేవకులతో పనిచేసే అవకాశం వచ్చినది. మరల ఈ సంవత్సరం ఉపాధ్యక్షుడుగా శ్రీ భాస్కర్ గారి కార్యవర్గంలో ప్రవేశించి మీసేవ చేసే బాగ్యం కలిగినది. నన్ను ఈ సంవత్సరము ఉపాధ్యక్షునిగా ఎన్నుకొన్నందులకు సభ్యులందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదములు. ఈ కొత్త పదవికి నన్ను ఎన్నుకోవటం ద్వారా సభ్యులు నా మీద  ఉంచిన నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా నా విధులు సక్రమంగా నిర్వహించాలంటే నేను చాల ఎక్కువ శ్రమ పడ వలసి ఉంటుందన్నది నా విశ్వాసం. ప్రతి సంవత్సరం జరిగే ప్రతిక్రార్యక్రమం విజయవంతం కావాలంటే ఎంతోమంది కార్కర్తలకృషి పట్టుదల ముందస్తు ప్రణాళిక అవసరం.  మీ అందరికి తెలుసు, వాషింగ్టన్ తెలుగు సమితి, లాభాపేక్షలేని సంస్థ అని, సేవకర్తల ఆశయాలతో, ప్రముఖుల విరాళాల తో నడుస్తుంది అని. ఇది ఈ విధంగా నడవాలంటే ఇంకా ఎంతో మంది సేవాధృక్పధంతో ముందుకు రావాలి. అలాంటి వారికోసం కార్యవర్గం తలుపులు ఎప్పడూ తెరుచుకొని ఉంటాయి. ఇది ఒక ప్రక్రియ. పాతవాళ్లు కొత్తవారికి కార్యవర్గం ఎలానడుస్తుందో తెలియజేయటం, తద్వారా కొత్తవాళ్ళు దానిని అనుసరించటంతో ఈ సంస్థ ఎంతో విజయం సాధిస్తూ వచ్చినది. సముద్రానికి ఆటుపోటులు ఎంత సహజమో, ఇలాంటి సంస్థలకు కూడా ఆటుపోట్లు వస్తూవుంటాయి. కాని కార్యవర్గం పంచవర్షప్రణాళికతో వాటిని ఎదుర్కొంటూ, నిలబడి కొత్తగావచ్చే తెలుగు వారికి మార్గదర్శకం అయినది. మన సమితి ద్వారా అనేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు మీ కందరకూ తెలుసు. ఒక కార్యక్రమం రూపు దాల్చాలంటే ఎంతో మంది యొక్క నిస్వార్ధ సేవ రాత్రింబవళ్ళు శ్రమ ఉంటే తప్ప ఆ కార్యక్రమం జయప్రదం కాలేదన్నది సత్యం. అటువంటి కార్యదక్షత కలిగిన వారెందరో మన సమితిలో సేవలందిస్తున్నారు. వారందరికీ నా ప్రణామములు. సియాటిల్‌లో గణనీయంగా పెరిగిన తెలుగు వారి కోసం ”వాట్స్” ఇకముందుకూడా అందరిని అలరించే రీతిన ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని ఆశిస్తున్నాను. వాట్స్ కుటుంబసభ్యులందరికి ఈ దుర్ముఖి నామ సంవత్సరం సకల శుభాలు కలుగజేయాలని కోరుకుంటున్నాను.

మీ

రామ్ కొట్టి



## శ్రీధర్ దండపంతుల, కార్యదర్శి

ముందుగా వాషింగ్టన్ తెలుగు బంధువులకు అందరికీ దుర్ముఖి నామ ఉగాది శుభాకాంక్షలు. గత సంవత్సరం సమితిలో వెబ్ మాస్టర గా నా వంతు సహకారాన్ని అందించాను. ఆ అనుభవం తో ఈ ఏడాది తెలుగు వారికి మరింత దగ్గర అవటానికి కార్యదర్శిగా వచ్చినందుకు ఆనందిస్తున్నాను. వేర్వేరు సంస్థల వాలంటీరుగా మన స్థానిక ప్రజలకే కాకుండ భారత దేశంలో కనీస సౌకర్యాలు కూడ లేని పేద విద్యార్థులకు చేయూతనిచ్చే వివిధ సేవా కార్యక్రమాలలో భాగస్థుడిగా ఉన్నాను. మనం అమెరికాలో గౌరవనీయమైన వృత్తులను నిర్వహిస్తున్నా మన మూలాలను మర్చిపోకుండా సామాజిక బాధ్యతను వహించి భారత దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని నా ఆకాంక్ష.



## అనురాధ గోపాళం, సాంస్కృతిక కార్యదర్శి

వాషింగ్టన్ రాష్ట్రంలోని అతిపెద్ద తెలుగు సంస్థ అయిన వాషింగ్టన్ తెలుగు సమితి కార్యవర్గంలో సభ్యురాలినైనందుకు చాలా గర్వపడుతున్నాను. తెలుగు బడి లో వాలంటీరుగా మొదలైన నా ఈ ప్రయాణం సాహితీ కార్యదర్శిగా సియాటిల్ తెలుగువారికి సాహితీ సేవ చేసుకునే భాగ్యం కల్పించి, ఇప్పుడు సాంస్కృతిక కార్యదర్శిగా జనరంజకమైన కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలుగజేసింది. మాతృ భాషను ముందుతరాలకి అందించాలనే లక్ష్యంతో యేర్పాటు చేసిన తెలుగు బడి లో వాలంటీరుగా చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. వాట్స్ కుటుంబ సభ్యులందరికీ ఈ దుర్ముఖి నామ సంవత్సరం సకల శుభాలు కలుగజేయాలని కోరుకుంటున్నాను.



## షకీల్ భాషా, కోశాధికారి

అందరికీ ఉగాది శుభాకాంక్షలు. నేను వాషింగ్టన్ తెలుగు సమితి లో 2011 నుంచి వాలంటీర్ గా చేస్తున్నాను. సియాటిల్ తెలుగు వారికి సేవ చేసే భాగ్యం కలగటం నా అదృష్టం గా భావిస్తున్నాను. 2016 లో నాకు వాట్స్ కార్యవర్గం లో కోశాధికారి గా అవకాశం లభించటం పట్ల గర్వ పడుతున్నాను. WATS తో పాటు CRY అనే సంస్థ లో కూడా నేను కార్యకర్త గా చేస్తుంటాను. మన తెలుగు వారి అందరికీ WATS ద్వారా మంచి తెలుగు కార్యక్రమాలు అందించటానికి అవకాశం కలగటం ఆనందం గా ఉంది.



## అనిల్ పన్నాల, సాహిత్య కార్యదర్శి

తెలుగు బంధుమిత్రులందరికి నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. మన దేశానికి మనం చాలా దూరంలో ఉన్నా ,మన సంస్కృతి సాంప్రదాయాలు ,పండుగలను సీయాటి లో అత్యంత వైభోగంగా జరుపుతున్న అతి పెద్ద తెలుగు సంస్థ వాషింగ్టన్ తెలుగు సమితి. నేను వాట్స్ కి కొన్ని సంవత్సరాలు స్వచ్ఛంద సేవ చేసి ,రెండు సంవత్సరాల నుండి బోర్డ్ మెంబెర్ గా ఉండడం అదృష్టనీయం. గత సంవత్సరం కల్చరల్ సెక్రెటరీగా వివిధ ప్రతిభలు గల వాట్స్ సభ్యులతో కలిసి పనిచేయడం ఆనందదాయకం . ఈ సంవత్సరం లిటరరి సెక్రెటరీ సభ్యుడిగా మన తెలుగు భాష తియ్యదనాన్ని దాని ప్రాముఖ్యతను ,మన సంస్కృతిని ముందు తరం పిల్లలతో పంచుకోవడం ఒక అద్భుతమైన అనుభూతి.



## దేవేందర్ రెడ్డి నరహరి, వెబ్ మాస్టర్

నేను 2016 వాషింగ్టన్ తెలుగు సమితి కార్యవర్గంలో సభ్యుడుగా, వెబ్ సైటు మార్పులు చేర్పులు మరియు ఈ మేల్ ప్రసారాలు చేసే అవకాశం కలుగజేసింది. గతంలో కూడ నేను వాట్స్ లొ సభ్యుడిగా మరియు వాలంటీరుగా కూడా పని చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సియాటిల్ లోని తెలుగు వారి కోసం వాట్స్ ఇక ముందు కూడా ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని ఆశిస్తూ. వాట్స్ కుటుంబ సభ్యులకు ఈ దుర్ముఖి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.



SUREKHA K. MURTHY

Realtor® (425) 941 0654

Certified New Home Sales Professional

Residential Resale & Relocation Specialist

Surekha@Windermere.com

www.SKMHomes.com

Windermere

Windermere Real Estate/Northeast, Inc.

INDIAN CUISINE
BELLEVUE 425-641-4442 BOTHELL 425-481-6900

FOODS
REDMOND 425-861-3800 BOTHELL 425-483-3000 ISSAQUAH 425-313-1983

VIDEO
REDMOND 425-881-6925

BAKERY
REDMOND 425-881-6284

CHAT & SWEETS
REDMOND 425-881-6284

mayuri FAMILY OF BUSINESSES

THANK YOU FOR YOUR CONTINUOUS PATRONAGE TO OUR FAMILY OF BUSINESSES

MAYURI FAMILY OF BUSINESSES
www.mayuriseattle.com
1.800.874.5593

డా॥ మైలవరపు శ్రీనివాస రావు.

# ఉగాది

సంవత్సరాది అనగానే జనవరి 1 మనకి గుర్తుకొస్తుంది, మరి ఆ రోజునే మనం కూడా సంవత్సరాదిగా చేసేసుకుంటే ఒకే సంవత్సరంలో రెండు ఉగాదులు చేసుకునే పని తప్పతుందికదా అన్పిస్తుంది. నిజమే. అందుకే జనవరి 1 కీ, మన ఉగాదికీ ఉండే వ్యత్యాసాన్ని తెలుసుకుని మన సంవత్సరాదిని (ఎలా ఏ గొప్పదనాలతో) ఎలా బ్రహ్మ నిర్ణయించాడో ఆ విషయాన్ని కూడా తెలుసుకుందాం. జనవరి 1 నాటికి చలితోపాటు మంచుకూడా బాగా ఉంటుంది మన ఉగాదికి చలి పూర్తిగా వెళ్ళిపోతుంది. శివరాత్రికే చలి శివశివా. అంటూ వెళ్ళి పోతుందనిగదా సామెత. జనవరి 1 నాటి మంచూ, చలీ వాతావరణానికి కంఠసంబంధమయిన వ్యాధులూ ఊపిరితిత్తుల రోగాలూ వచ్చే అవకాశం ఎక్కువ. అయితే ఉగాది నాటి వేపపూవుల మీది నుండి వచ్చే గాలి సహజ ఔషధంగా పనిచేస్తూ వ్యాధులను నివారిస్తుంది. జనవరి 1 నాటికి గాదెలన్నీ నిండుకుంటాయి (ఖాళీ అయివుంటాయని అర్థం. పంటలింకా రానేరావు కాబట్టి) మరి ఆ గాదెలే ఉగాది నాటికి పై అంచులవరకూ నిండి కన్పిస్తాయి.

జనవరి 1 నాటికి చెట్లన్నీ ఇక రాలిపోబోతున్న తమతమ సంతానమైన ఆకులకి వీడ్కోలుని చెప్తూ విషాద స్థితిలో ఉంటాయి. అదే మరి ఉగాదికి చెట్లన్నీ రంగు రంగుల చిగుళ్ళతో-శుభకార్యం జరుగుతున్న ఇంట్లో దీవించడానికి ఓ వరుసలో రంగురంగుల పట్టు చీరల్ని కట్టుకుని అక్షతలని చేత పట్టుకున్న ముత్తయిదువుల్లా - కనిపిస్తాయి.

ఆంగ్లదేశానికి సంబంధించిన వాళ్ళ పేర్లని ప్రతి నెలకీ ఏర్పాటుచేసి ఓ ఊరూ పేరూ లేకుండా జనవరి 1 వస్తుంది. ఏ నక్షత్రం పూర్ణిమనాడుంటుందో దాన్ని మనం గమనించేలాచేస్తూ (చిత్త+పూర్ణిమ+చైత్రమాసం విశాఖ+పూర్ణిమ - వైశాఖ మాసం... ఉత్తరఫల్గుని + పూర్ణిమ - ఫాల్గునమాసం) ఉండే పన్నెండు మాసాల తోనూ, ఏ సంవత్సరం ఏ తీరు ఫలితాలనీయబో తోందో ఆ విషయాన్ని చూచాయగా చెప్పే పేరుతోనూ వస్తుంది మన ఉగాది. ఇది నిజం కాబట్టే రక్తాక్షి-క్రోధన-కాళయుక్తి మొదలైన సంవత్సరాల్లో మనం ఎన్ని ఇబ్బందులుపడ్డామో మనకి తెలుసు. అంతేకాదు 'ఖర' అంటే అన్నీ తీక్షణంగా ఉండే లక్షణాలు కలదని అర్థం కదా.

ఆ పేరున్న సంవత్సరంలోనూ, 'దానికి పుత్రుడనే ఆర్థం వచ్చేలా ఉంటూ వెళ్ళిపోయిన 'నందన' (నాన్నా, కొడుకుల మనస్తత్వంఒక్కటే అవుతుంది కదా సహజంగా) నామ సంవత్సరంలో నూ మనం పడ్డ ఇబ్బందులూ మనకి తెలుసు.

ఇదంతా ఎందుకంటే జనవరి 1 అనే దానికి ఏ విధమైన కాలప్రాముఖ్యం, జ్యోతిష, ప్రాధాన్యం, ప్రజాజీవన ప్రభావం ఏమీ లేదనీ, ఊరికే భారతీయ సంప్రదాయాన్ని కొద్దిగా చెడగొట్టదలిచి ఆంగ్లేయులు ఏర్పాటుచేసిన విధానమే అని గమనించడానికీను.

## సంవత్సరాది నిర్ణయం:

కలియుగం ఆదిరోజుని సృష్టించాలనుకున్న బ్రహ్మ - 60 సంవత్సరాల్లోనూ మొదటి దైన ప్రభవ నామ సంవత్సరంలో సంవత్సరంలో వచ్చే 2 ఆయనాల్లో మొదటిదైన ఉత్తరాయణంలో -

ఆ దాంట్లోనూ వచ్చే 3 ఋతువుల్లో మొదటిదైన వసంతఋతువులో, అందులోనూ వచ్చే 2 నెలల్లోనూ మొదటిదైన చైత్ర మాసంలో, దాంట్లో కూడా వచ్చే 2 పక్షాల్లో మొదటిదయిన శుద్ధపక్షంలో, దాంట్లోనూ మొదటిదైన పాడ్యమీ తిథిలో, అందులో వచ్చే పగలు రాత్రి భాగాల్లో మొదటిదయిన పగటిభాగంలో, ఆ పగటిలోనూ మొదటిదైన బ్రహ్మీ ముహూర్తకాలం (తెల్లవారుజామున గం॥ 4.30 నిమిషాలు)లో, త్రిమూర్తుల్లో మొదటివాడైన బ్రహ్మ, సృష్టి స్థితి లయాల్లో మొదటి దైన సృష్టిని చేశాడు.

ఇంత విశేషం దాగిన మన ఉగాదికిగాని. ఒక్క సంవత్సరం తప్ప మిగిలిన అన్నిటిలోనూ మొదటితనమే దాగున్న ప్రతి సంవత్సరాదికిగాని జనవరి 1 ఏ తీరుగా నైనా సరిపోలుతుందా ?

## ఉగాది పచ్చడి లోరహస్యం

పైన మనమనుకున్న ఆ మొదటితనం అన్నిటి లోనూ దాగుందనే విషయాన్ని మర్చిపోకుండా వుండేం దుకూ, ఉంచేందుకూ ప్రాచీనులు - మొదటిపంటగా వచ్చిన చెరకుముక్కని (తీపిదనం-మధురం) మొదటి పంటగా వచ్చిన చింతపండునీ (పులుపుదనం-ఆమ్లం) మొదటి పంటగా వచ్చిన మిరియాన్నీ (కారపుతనం-కటు), మొదటి పంటగా వచ్చిన మామిడిముక్కనీ (ఒగరుతనం-కషాయ).

మొదటి పంటగా సముద్రపు ఒడ్డునుండి వచ్చిన లవణాన్నీ (ఉప్పదనం-లవణ), మొదటి పంటగా వచ్చిన వేపపూవునీ (చేదుతనం-తిక్త), ఒకచోటచేర్చి నీటిని కలిపి పచ్చడిగాచేసి ఇంట్లో అందరి కంటె మొదటి వ్యక్తితో (వయసులో పెద్దవారితో) -

అందరికంటె మొదటివాడైన భగవంతునికి నివేదనాన్ని చేయించి, ఇంటికి ఆలు (ఇల్లాలు) - అంటే - రక్షకురాలైన గృహిణితో, ఇంట్లో అందరికీ ఇప్పిస్తూ ఆ రోజుకి తినవలసిన మొదటి భక్ష్యం (తిండి) గా దీన్ని నిర్ణయించారు పెద్దలు. ఇంత గొప్పదైన ఉగాది పచ్చడిని మనం ఇంట్లో చేసుకుని ఇల్లాలిద్వారా తీసుకోవడమంటే శ్రీవారి ఆశీస్సులని పొందడమే. దీనిక్కారణం ఆయన కాలుడు (కలయత ఇతి కాలః) అంటే కొలిచి చెప్పబడేదైన కాలాన్ని లెక్కించి, ఈ రోజుని సంవత్సరాదిగా ప్రకటించవలసిందని బ్రహ్మకి ఆజ్ఞనిచ్చినవాడు కనుక.

## ఉగాది విశిష్టత

ఏ సంవత్సరాది వసంతకాలంలో వస్తుందో ఆ వసంతం ఎన్నెన్నో ముఖ్యమైన సంఘటనలని గుర్తు చేస్తుంది. రామచంద్రుడు భూమిలో ఆవతరించినది ఈ వసంతంలోనే. రామునికి పట్టాభిషేకం నిశ్చయ మయింది ఈ కాలంలోనే. ఆయన వివాహమై అయోధ్య లోనే రాజ్యంచేస్తూ కూర్చుంటే, అటు రావణవధ కోసం ఆవతరించిన తన ప్రధాన అవతార ప్రయోజనంకాస్త నెరవేరే అవకాశ ముండదు కాబట్టి రాముణ్ణి సీతాలక్ష్మణ సమేతంగా అరణ్యాలకి పంపడం కోసం పట్టాభిషేక భంగం అయిందీ ఈ కాలంలోనే. ఏ సీతమ్మ ని తన లంకలో ప్రతిష్ఠించుకుంటే తనకీ తన రాక్షసజాతికీ కూడా మోక్షం రాముని ద్వారా లభిస్తుందో ఆ తన ఊహకి అనుగుణంగా రావణుడు సీతమ్మని లంకకి తీసుకువెళ్ళినది కూడా ఈ కాలం లోనే (తతో రావణ సీతాయా:.. సీతమ్మని రావణుడు అపహరించలేదన్నాడు వాల్మీకి రామాయణం సుందరకాండ మొదటి శ్లోకంలో). రాముడు దండెత్తినదీ తిరిగి అయోధ్యలో పట్టాభిషిక్తుడైనదీ, ఇంతకుముందు కాలంలో సుగ్రీవుడు శరణు కోరినదీ, ఆంజనేయునికి రాముని ప్రథమ దర్శన మయిందీ అంతా కూడా ఈ వసంతంలోనే.

ఇలా అనేక ముఖ్యమైన శుభ విశేషాలు దాగిన కాలం వసంతం కాబట్టి దీన్ని సంవత్సరాది కాలంగా గుర్తించాడు శ్రీ హరి.


ఉగాదినాడు. కొత్త సంవత్సరం కదా! ఏ మంచిపనిని చేస్తే బాగుంటుందనిపిస్తుంది మనకి.

ఏ శుభకాలంలో మనం ఉన్నా ఏ శుభకార్యం మనింట్లో జరగబోతున్నా పితృదేవతలని స్మరించు కోవాలనేది పెద్దలు చెప్పిన మాట. పితృదేవతలని గుర్తు చేసుకోవడమనేది అశుభ కార్యం కానేకాదు. ఈ కారణంగా అవకాశం చేసుకుని చలువమంది రాన్ని (చెలివేంద్రం) ఏర్పాటుచేస్తే పితృదేవతలు తరిస్తారంటోంది పురాణం. (అస్యా: ప్రదానా త్పితర స్తృప్యంతి చ పితామహా:).

పెద్ద కుండల్ని రెంటిని కొని మజ్జిగని నిండుగా పోసి, కొత్తిమీర, అల్లమ్ముక్కలు, నిమ్మరసం దానిలో వేసి వచ్చేపోయేవారికి ఈ వేసవి కాలంలో ఇవ్వాలని పురాణం చెప్తోంది. ఇలా చేస్తే నీటిని కొనుక్కునే అవసరం కొందరికి తప్పతుంది - మజ్జిగ తాగినందువల్ల గాలువు తగలదని - కడువులో చల్లపడిన కారణంగా'ఎవరో పుణ్యాత్ముడు మనకీ సదుపాయాన్ని కల్గించా'డని తాగిన వారసుకుంటారు. కాబట్టి, ఆ ఆవకాశాన్ని వినియోగించుకున్నవారి మానసికాశీర్వచనం లభిస్తుంది మనకి.








# తెలుగు బడి చిట్టి చిన్నారులు

**మన సంస్కృతీ సాంప్రదాయాలకు దూరంగా ఎక్కడో పరాయి దేశంలో ఉంటూ, ఆ దేశ భాషలని అనుకరిస్తూ వారితో మమేకమైపోయి కూడా తమ భాష గొప్పతనాన్ని, ఆ పలుకులోని తీయదనాన్ని గుర్తించి తమ మాతృభాష నేర్చుకొనుటకు ఎంతో ఉత్సుకతతో తెలుగు బడికి ప్రతి వారాంతంలో విచ్చేస్తున్న బాలబాలికల మనోగతం వారి మాటల్లోనే. పరాయి దేశంలో ఉంటున్నప్పుడు మన భాష నేర్చుకుంటే ఏమి ప్రయోజనం అని అనుకోకుండా, పట్టుదలతో తెలుగు నేర్చుకోవటానికి వస్తున్న పిల్లలకు, మరియు తమ ముందు తరాలు మాతృభాషని మరచిపోకూడదని ఎంతో సమయం వెచ్చించి తెలుగు బడికి తమ సహాయ సహకారాలు అందిస్తున్న పెద్దలకు వాట్స్ సంస్థ తరపున అభినందనలు.**



**అందరికి ఉగాది శుభాకాంక్షలు,** నా పేరు క్రితిష్. నేను మాడన తరగతి చదువుతున్నాను. నేను నా స్వదేశం అయిన భారత దేశం వెళ్ళినప్పుడు డిల్లీ, ఆగ్రా, జైపూర్ చూడ్డానికి వెళ్ళాము. ఆ ట్రిప్ లో నాకు అక్బర్ చక్రవర్తి కట్టించిన ఫతేపూర్ సిక్రి కోట బాగా నచ్చింది. పూర్వకాలంలో ఫతేపూర్ సిక్రి అక్బర్ చక్రవర్తి యొక్క రాజధాని. ఆక్కడ బులంద్ దర్వాజా నన్ను ఆకట్టుకుంది. బులంద్ దర్వాజా ఒకప్పుడు ప్రపంచంలో అతి ఎత్తైన ముఖద్వారం. కోటలో ఒక పెద్ద పచ్చీసీ ఆట కుడాఉంది. దానిమధ్యలోని గద్దె మీద అక్బర్ చక్రవర్తి కూర్చొని భటులను పావులుగా. నిల్చోబెట్టిపచ్చీసి ఆట ఆ డేవాడని అక్కడి గైడు చెప్పాడు. అక్బర్ చక్రవర్తి భార్య ఒక హిందువు. ఆమె పేరు జోధా బాయి, తన మందిరం కూడా ఈ కొటలోకనిపిస్తుంది అక్కడ జోధా రాణి రోజూ పూజ చేసిన తులసి చెట్టు గద్దె మరియు వంటశాల ఉన్నాయి. ఇంకా ఆ కోటలో హిందూ మంత్రి అయిన బీర్బల్ కోట, పంచ్ మహల్, జామా మస్జిదూచూడదగినవి. ఆగ్రాలో తాజ్ మహల్, ఆగ్రకోట చక్కటి శిల్ప కళలతో నిండి ఉన్నాయి. జైపూర్ లో మేము సిటీ ప్యాలేసు, జంతర్ మంతర్, హవా మహల్, జల్ మహల్, అంబర్ మహల్ చూసాము. నాకు బాగా నచ్చినది జంతర్ మంతర్. దాన్ని జైపూర్ మహారాజులు పూర్వ కాలంలో నిర్మించిన పురాతన జ్యోతిశ్శాస్త్ర కట్టడము. అందులో ప్రపంచంలోని అతి పెద్ద సూర్యుని డయల్ చాలా బాగుంది మనం ఏ రోజు పుట్టామో కేవలం సూర్యుని కిరణాలతో మన రాశి ఫలాలు తెలిపే యంత్రము కూడ ఉంది. ఇలాంటి కట్టడాలు భారత దేశంలో చాలా ఉన్నాయి. మళ్ళీ వచ్చే సంవత్సరం మరో కొత్త ప్రదేశాల గురించి మీకు వివరంగా తెలుపుతాను. అప్పటి వరకు సెలవా మరీ ? అందరికి ఉగాది శుభాకాంక్షలతో - క్రితిష్

తెలుగుబడి విద్యార్థులు **-శ్యామ్ & చరణ్, విశాఖపట్టణము**



నా పేరు శ్యామ్. నేను. మా తమ్ముడు చరణ్, వాట్స్తెలుగుబడి లో చదువుతున్నాము. ఇక్కడ తెలుగు బాగా నేర్పుతున్నారు. మేము తెలుగుబడిలో చేరి, తెలుగు బాగా నేర్చుకొని ఈ క్రింది వ్యాసము వ్రాయగలిగినందుకు మాకు చాలా సంతోష ముగా ఉంది. ఉగాది పండుగకు మేము విశాఖపట్టణములో ఉన్న మా తాతయ్య, నానమ్మల ఇంటికి వెళ్ళాము. మా అత్తయ్యలు, మావయ్యలు వాళ్ళ పిల్లలు కూడా వచ్చారు. ఉగాది రోజున మేము అందరము ఉదయమునే లేచి, తల స్నానము చేసి, క్రొత్త బట్టలు వేసుకొని, పూజ చేసుకొని, దేవాలయముకి వెళ్లి వచ్చాము. మా నానమ్మ ఉగాది పచ్చడి, మాకు ఇష్టమైన పిండిపంటలు చేసి పెట్టింది.

విశాఖపట్టణములో ఉన్న రామ క్రిష్ణ సముద్రతీరమునకు వెళ్లి సముద్రపు అలలలో మేము ఆడుకున్నాము. మా తాతయ్య, మమ్మలని ఓడరేవుకి తీసుకొని వెళ్లేరు. చాలా బావుంది. మేము కైలాసగిరికి వెళ్ళాము, అక్కడ పార్వతీ పరమేశ్వర్ల విగ్రహాలు, సముద్రపు జంతువుల బొమ్మలు, పార్కు ఉన్నాయి, మేము ఆడుకున్నాము. కైలాసగిరి నుండి క్రిందకి రోప్ రైడ్ ఉంది, అది ఎక్కి మేము ఆనందించాము. విశాఖపట్టణములో ఉన్న జంతుప్రదర్శనశాలకు వెళ్లి అక్కడ ఉన్న రకరకాల జంతువులు, పక్షులు చూసి సంతోషించాము. విశాఖపట్టణమునకు దగ్గరలో ఉన్న అరకు అనే పర్యాటక ప్రదేశం, సింహాచలంలో ఉన్న లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రం దర్శించి బాగా ఆనందించాము. విశాఖపట్టణము పచ్చదనంతో చాలా బావుంటుంది. మళ్లీ మళ్ళీచూడాలనిపించే ప్రదేశము. మాకు చాలా ఇష్టం.

---

## అభి వల్లభనేని

నాకు తెలుగు బడి అంటే చాలా ఇష్టం!

నేను రెండు సంవత్సరాల నుంచి తెలుగు బడికి వెళుతున్నాను.

తెలుగు నా మాతృభాష.

నాకు మా తాతయ్యతో తెలుగులో మాట్లాడటం ఇష్టం. అందుకని నేను తెలుగబడికి వెళుతున్నాను.

ఇప్పుడు నేను తెలుగులో చదవటం, రాయటం నేర్చుకున్నాను.




హలో..అందరికి ఉగాది శుభాకాంక్షలు. నా పేరు కీర్తి కొలవేను. నేను 6వ తరగతి చదువుతున్నాను. నేను గత మూడు సంవత్సరాలుగా HFC అనే క్లబ్ ని నడుపుతున్నాను. ఈ క్లబ్ ద్వార నేను నా స్నేహితులతో కలిసి స్వయంసేవకా కార్యక్రమాలను నిర్వహించుతున్నాను. అమ్మానాన్న ల సహాయం తో నా తీరిక సమయంలో నా స్కూల్ లో మరియు ఇతర స్కూల్స్ ల లో, లైబ్రరీ ల లో, సరియాటల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో, ఈస్ట్ సైడ్ బేబీ కార్నర్ లో స్వయంసేవకగా సమయాన్ని గడుపుతాను.నాకు స్వయంసేవకా కార్యక్రమాలు అంటే చాల సరద మరియు ఇతరులకు సహాయం చేయడం ద్వార నాకు చాల సంతోషముగా ఉంటుంది. ఇప్పుడు నేను ప్రస్తుతం చేసే ప్రాజెక్ట్ పేరు HFC వాటర్ ప్రాజెక్ట్. నేను నా స్నేహితుల సహాయం తో ఫండ్ రైజ్ చేసున్నాను. ఈ ఫండ్ రైజ్ ద్వార ఆఫికా లో ఉన్న పిల్లలకి మంచి నీరు త్రాగే అవకాశం లబిస్తుంది. ఇప్పటి వరకు నాకు సహాయం చేసిన కుటుంబ సభ్యలకే, మా నాన్న గారి స్నేహితులకి కృతజ్ఞతలు. నాకు ఇంకా చాల చాల ప్రాజెక్ట్స్ ని నిర్వహించాలని కోరిక. ఇంత చక్కటి అవకాశం ఇచిన WATS బృందానికి మరియు తెలుగు నేర్పించిన అధ్యాపకులకి నా అభివందనములు. మరొక విషయమండి.. మీరు ఎవరైనా ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే

http://thewaterproject.org/community/profile/hfc-clubproject



**అనుశ్రీ కందిబండ**- నా తెలుగు బడి తరగతి చాలా బాగుంటుంది. నేను మూడు సంవత్సరాల నుండి వస్తున్నాను. ఇప్పుడు ... 3లో ఉన్నాను. నేను తెలుగు మొదటి నుండి నేర్చుకున్నాను. నేను కథలు, పాటలు, చదవటము, రాయటము, మాట్లాడటము, నేర్చు కున్నాను. నాకు చాలా మందిస్నేహితులు అయినారు. నేను మా అమ్మ, నాన్న, అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో తెలుగులో మాట్లాడుతున్నాను. నాకు నచ్చిన తెలుగు ... 'అమ్రుతం'. ఇప్పుడు అర్ధమవుతుంది. నాకు ఉగాది, దీపావళి ... లో మాటలు కొద్దిగా అర్ధము అవుతున్నాయి.



తెలుగు నా మాతృ భాషా, అందుకే
నేను తెలుగు బడికి వెళ్తాను, నేను గత
రెండు సంవత్సరాలగ తెలుగు నేర్చుకుంటున్నా
ను, బడి లో నా ఆచార్యులు మాకు తెలుగు
వ్యాకరనం తో పాటు వర్నక్రమము కూడా
నేర్పిస్తున్నారు అందుకే ఇప్పుడు నాకు
మాట్లాడటం తో పాటు రాయడం
చదవడం కూడ వస్తుంది. తెలుగు
నేర్చుకోవడం వల్ల నేను నా బంధువులతో
చక్కగ తెలుగులో మాట్లాడగలుగుతు
న్నాను. చిన్న చిన్న కతలు చదవడం అంటే
నాకు చాల ఇష్టం. తెలుగు చాల గొప్ప బాష
అలాంటి బాష నేర్చుకుంటున్నందుకు నాకు
చాల గర్వంగా ఉంది.


సాహిత్





**అందరికి నా నమస్కారములు**, నా పేరు **హర్షిత నరహరి** మరియు నా చెల్లెలు **అన్విత**. మేము ఇండియా వెళ్ళి నపుడు జరిగిన మధుర సంఘటనలను మరియు చూసిన ప్రదేశాలు మీతో పంచు కుంటున్నాను. మేము దీపావళి పండుగను మా అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో మరియు కజిన్లతో జరుపుకొన్నాము. నేను మా మామయ్యలతో కలసి టపాకాయలు కాల్చినాను. ఎన్నో రకముల రుచికరమైన పిండివంటలు తిన్నాము. మా కజిన్లతో చాలా ఆటలు ఆడుకున్నాము. హన్మకొండలో వేయ్యిస్థంభాలగుడి మరియు వరంగల్లో ఉన్న భద్రకాళి గుడి దర్శించాము. నాకు అక్కడ రాతితో చెక్కిన శిల్పాలు బాగానచ్చినవి. మరియు మేము బాసరలోని గోధావరి ఒడ్డున ఉన్న సరస్వతి దేవాలయముకు వెళ్లాము. సరస్వతి మాతని దర్శించాము అక్కడి నుండి షిర్డి వెళ్ళి సాయిబాబాను దర్శించాము. ఆప్రదేశములు నాకు ఎంతో నచ్చినవి.




అందరికీ నమస్కారం. నా పేరు వివేక్ నేను 7వ తరగతి చదువుతున్నాను. నేను మూడేళ్ళ నుంచి వాట్స్ తెలుగు బడికి వెళ్తున్నాను. తెలుగు బడిలో జేరాక నాకు తెలుగు అంటే చాలా ఇష్టం వచ్చింది. ఇప్పడు నేను చిన్న చిన్న కథలు చదవగలుగుతున్నాను. అలాగే రాయగలుగుతున్నాను. తెలుగు నేర్చుకోవడం వల్ల సినిమాలు కూడా చూస్తున్నాను. నాతో పాటు నా తమ్ముడు వినీత్ కూడా తెలుగు బడికి వస్తాడు. తను అక్కడ అక్షరాలు, అంకెలు, చిన్న చిన్న పదాలు నేర్చు కున్నాడు. మీరు అందరూ కూడా మాతో పాటు తెలుగు బడికి వస్తారని ఆశిస్తున్నాను.

అందరికి నమస్కారం నాకు, నా తమ్ముడికి బాగా నచ్చిన పర్యాటక ప్రదేశం దుబాయి. మేము మా కుటుంబ సభ్యులతో 2014లో దుబాయి వెళ్ళాము. అక్కడ డిసర్ట్ సఫారి చేసాము. ఒక పెద్ద ఎస్.యు.వి లో తీసుకుని వెళ్ళి ఇసుకలో స్టంట్స్ చేస్తారు. బుర్జ్ ఖలీఫా అనే ప్రపంచంలోనే ఎత్తయిన బిల్డింగ్ ఎక్కి దుబాయి మొత్తం చూసాము. దుబాయి లో డబ్బులని దీనారం అంటారు. మేము గోల్డ్ సూక్ కి వెళ్ళాము. అది ఒక మార్కెట్, లోపల చాలా బంగారం షాపులు ఉన్నాయి. స్పైస్ సూక్ చూసాము. అక్కడ ఖర్జూరాలు బాగా దొరుకుతాయి. మా మమ్మీ అక్కడ చాలా షాపింగ్ చేసింది. అక్కడ చిన్న పడవ ఎక్కాము. దానిని అబ్రా అంటారు. నేను నా తమ్ముడు జుమైరా బీచ్ లో బాగా ఆడుకున్నాము. దుబాయి మాల్ లో ఒక అక్వేరియం ఉంది. దాని లోపల చాలపెద్ద చేపలు, షార్క్స్, క్రొకడైల్స్ ఉన్నాయి. అందులో కూడా చిన్న బోట్‌రైడ్ చేసాము. అక్కడ పాంట్రీ ఆకారంలో ఉన్న ఐలాండ్ కి కూడా వెళ్ళాము, ఆకాశంలో నుంచి చూస్తేనే అది పాంట్రీ లాగ అనిపిస్తుంది. కానీ దాని మీద కార్లో వెళ్తుంటే ఏమీ తెలియదు. అక్కడ చాలా మంది ఇండియన్స్ ఉంటారు. అందుకే అది మాకు నచ్చింది. అలాగే ఆమెరికాలో ఉన్న రెస్టారంట్స్ అన్నీ ఉన్నాయి. కానీ బాగా ఎండగా ఉంటుంది దుబాయిలో. చలి కాలంలోనే వెళ్ళాలి. ఈ ట్రిప్ మాకు బాగా నచ్చించి, అందుకే మళ్ళీ ఈ సంవత్సరం వెళ్తున్నాము. మీరు కూడా తప్పకుండా వెళ్ళండి.

ఉగాది శుభాకాంక్షలతో, మీ వివేక్, వినీత్




Best in Class™
Education Center

## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయం - నిరంజన్ వై. సూదినాని



ఈ కలియుగంలో భక్తుల కొంగు బంగారమై కోరికలు తీర్చే ఆపదమొక్కుల వాడు శ్రీ వెంకటేశ్వర స్వామి. ఆయన నామం ఒక్కసారి స్మరిస్తే చాలు చేసిన పాపాలన్ని పటాపంచలవుతాయి. స్వామి నామం ఒక్కాసారి పటిస్తే చాలు సర్వ శుభాలు సిద్ధిస్తాయి. శ్రీనివాసుని మహిమలను అన్నమయ్య, త్యాగయ్య, వెంగమాంబ వంటి వారు తమ కీర్తనలతో లోకానికి చాటి చెప్పారు.

అంతటి పరమ పావనమైన స్వామివారి గురించి ఒకసారి తెలుసుకుందాం. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆంధ్రప్రదేష్ లోని చిత్తూరు జిల్లా లోని తిరుమల (తిరుపతి) లో కొలువై ఉంది. స్వామివారిని ప్రతిరోజు లక్షల మంది భక్తులు దర్శించుకుంటున్నారు. ప్రపంచంలోనే ఆటు ఆదాయంలోను ఇటు భక్తులు సందర్శించడంలోను రెండవ స్తానంలో ఉంది.

స్థల పురాణం - కలియుగంలో ధర్మాన్ని నాలుగు పాదాల నడిపించటానికి గోవిందుడు స్వయంభువుగా వెలిసాడు. స్వామివారి సేవలు తరించడానికి దేవతలు ఏడు కొండలుగా మారారు. అవే శేషాద్రి, నీలాద్రి, గరుడాద్రి, అంజనాద్రి, నారాయనాద్రి, వృషబాద్రి మరియు వెంకటాద్రి. ఆదిశేషుడికి వరం ఇచ్చిన కారణంచే శ్రీనివాసుడు శేషున్ని కొండగా మార్చి ఆ కొండమీదే కొలువై ఉండి భక్తులను కాపాడుతున్నాడు. అదే శేషాద్రి శాశనాల ప్రకారం స్వామివారి ఆలయాన్ని క్రీ.శ||300 లో నిర్మించారని తెలుస్తుంది. ఆతరువాత పల్లవులు, చోళులు, విజయనగర రాజులు ఇలా ఎంతో మంది రాజవంశాలవారు అభివృద్ధి చేస్తూ వచ్చారు. 1517 లో శ్రీకృష్ణ దేవరాయలు స్వామివారిని దర్శించి ఎన్నో విలువైన కానుకలు అందజేసారు.

## కీర్తన కాళ్ళ , రోషిణి కాళ్ళ




నా పేరు కీర్తన కాళ్ళ నేను రొసెహిల్ల్ మిడిల్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్నాను. నేను 2015 సంవత్సరంలో మా కుటుంబంతో స్ప్రింగ్ సెలవులు శాన్ డియాగో వెళ్లాం. అక్కడ చిన్న అమ్మమ్మ ఉంటారు మేము అందరము కలసి సీవోర్ల్డకి వెళ్లాం అక్కడ చాలా ప్రసిద్ధి షోస్ చూసాము. వాటిలో డొల్ఫిన్, ఒట్టేర్, సీలైన్స్ షోస్ చాలా బాగున్నాయి. పిల్లలు ఎంతో ఇష్టాపడే షాము షోస్ చాలా ఎంజొయియా చేసాము. రెండవ రోజు లేగో లాండ్ కి వెళ్లాం అక్కడ ఒక ఆకు ఆకరం గల పడవ లోకి ఎక్కము అది మమ్మలిని ఒక సరస్సు మార్గములో తీసుకోని వెళ్లింది అ మార్గములో చాలా ఫైరీ టేల్స్ కథలకు సంబందించిన బొమ్మలు వున్నాయి ప్రపంచంలోని అద్బుతమైన కట్టడాలు లెగోలతో కట్టబడి వున్నాయి. ఆక్కడ మన తాజ్ మహల్ కుడా చుసాం. అక్కడ చాలా ఫొటొసు తిసుకున్నాము. మూడవ రోజు లాస్ ఏంజిల్ లోని డిస్నిలేండు కి వెళ్లాం. అక్కడ చాలా రైడ్స్ ఎక్కాము వాటిలో స్పేసు మౌంటేను, స్ప్లాష్ మౌంటేను,రైడ్స్ చాలా థ్రిల్లింగ వున్నాయి. తరువాత నాకు, నా చెల్లికి (రోషిణి కాళ్ళ) ఇష్టమైన డిస్ని ప్రిన్సెస్సు ని కలిశాము వాలందరీతో చాలా ఫొటొసు తిసుకున్నాము. నాలుగవ రోజు యునివెర్సల్ స్టూడియో కి వెళ్లాం అక్కడ చాలా అనిమేటెడ్ బొమ్మలు చూసాము వాటిలో స్పంజీ బొబ్బ్, డోరా,స్కుబిడూ ఉన్నయీ అన్నిటి కన్న జూరస్క్ పార్కు సెట్టీంగు చాలా బాగుంది.అలా అన్ని చూసి అమ్మమ్మ వాళ్లకి టాటా చెప్పి ఫైట్ ఎక్కి సీయాటాల్ తిరిగి వచ్చాము.

KUMON®
MATH. READING. SUCCESS.
REDMOND RIDGE

# వాట్స్ సంబరాలు












# వాట్స్ తెలుగు బడి

| Days | Timings |
|---|---|
| Saturday, Sunday | 10 AM To 11 AM |

| Contact Us |
|---|
| WATSWEB |
| Email : telugubadi@watsweb.org |

## Locations

| | | |
|---|---|---|
| Redmond Veda Temple<br>18109 NE 76th St. Suite 108<br>Redmond, WA 98052.<br>(Across the road from Home Depot and Bear Creek Park and Ride) | Bothell HTCC<br>3818, 212th Street<br>Southeast Bothell,<br>WA 98021. | Sammamish ISKCON Temple<br>1420, 228th AVE SE,<br>Sammamish, WA 98075. |








## అన్వేషణ - అశోక్ కడవకొల్లు

ఇక్కడి నిశ్శబ్దానికి మెలకువ రాదు...
ఈ బ్రతుకు అంధకారానికి చికిత్స లేదు.
వేశారిన ఎద లోయలు వైతరిణీకాసారం!!

మిత్రమా...
అందుకేనేమో నీ కోసం... నీ ప్రేమ కోసం...
ఆరాటపడుతున్నాను!!

ఎక్కడో... దిక్ అంతాల్లో నిశ్శబ్దం శబ్దిస్తుంది...

నీ పద సవ్వడేమోనని, నా పాదాల వడి పెరుగుతుంది.

నిశీధిలో సైతం...
నిశాచరిలా సాగిపోతూంటాను!!

నా కంటి సమాంతర రేఖలో...
నీ ప్రేమ లేఖలకై వెదుకుతూంటాను!!
నింగి నుంచి రాలే నీ కాలి అందెల మెరుపులలో
తారకలకై... అన్వేషిస్తూంటాను!!

ఈ అనంత పరిఛ్ఛాయలో సైతం...
నీ ప్రేమ ప్రచ్ఛాయలకోసం... నా నిరంతర శోధన!!
లభించని నీ ప్రేమామృతానికి...
నా మనస్సుకి మిగిలే అనంత పరివేధన!!

ప్రతీ అర్ధరాత్రీ, నా మదిలో, నీ ఆలోచనలు...

బాధాస్నపిత గేయంలా ఆశ్లేషించినప్పుడు...
అర్థమవుతుంది...

జీవితం కన్నా మరణమెంత గొప్పదో!?!

నేననే నేను ఎప్పటికీ నీవే అనుకుని...
ఇప్పుడు నీవు లేని నేను...
నేనేమిటో తెలీక
ఇక్కడ యుగాలుగా తప్పిపోయిన ఒంటరి మనిషినయ్యాను!!

అయినా...
ఆ ఒంటరితనం మాటల్లోంచి...

మిత్రమా... నీ కోసం,

నీ ప్రేమ కోసం... ప్రక్షాళన పొంది,

నేను... నిరంతరం...
అక్షరీకరిస్తూనే ఉంటాను!!

LAKSHMI RAM & CHANDRA BHASKARA
JOHN L SCOTT TEAM
PROFESSIONAL REALTORS



Chandra & Lakshmi has extensive experience as a real estate specialist in with residential, investment and commercial properties, they are uniquely qualified to advise their clients on critical issues involving their potential real estate investments. At each point of the home buying and selling process, this partnership of two professionals delivers an unprecedented depth of real estate expertise.Give us an opportunity to serve you. Call us for all your real estate needs .

We will make a difference !

CHANDRA : 425 269 7100 CHANDRAB@JOHNLSCOTT.COM
LAKSHMI : 425 829 4416 LAKSHMIRAM@JOHNLSCOTT.COM

## శ్రీ గురుభ్యోనమః - సూర్యకిరణ్ మల్లాది

శూసావా సామి ఈ ఇడ్డూరం

నీ పేరింటే చాలు నాకు సంబడం

కన్ను కాననంటాది

గుడ్డ నిలవనంటాది

ఒళ్లంత పులకరించి పోతాంది

కంటితో కాముడ్ణి కాల్చి మసిని చేశావు

కాలితో కాలుడ్ణి తన్ని తరిమేశావు

శంకరా అంటేనే ఏమిరా అన్నావు

నీ ఒడివి కూకోబెట్టి లాల నాకు పోశావు

ముక్కంటి సూపుతోటి నా మకిలి కడిగేసి

ఇబూతి పండల్లే నీలాగ మార్సేసి


వెండి కొండ పై సామి

జోడుగా నువ్వుంటి

నీ పాదాల సెంత నాకు

ఇంత చోటు చూపించి...

# పద వినోదం - సుధ చదలవాడ




## నిలువు

1. శ్రీరాముని శత్రువు
2. లక్ష్మీపతి
3. సీతారాముల సంతానం
4. తెలుగు జూశిళిళో (క్రింద నుంచి పైకి)
6. .....సంధ్యాకాలం
9. తప్పెట శబ్దం
10. అర్జునుని రధం తోలిన వాడు
11. సముద్రము
13. కొత్తకు వ్యతిరేకం కిందనుంచి
14. వానలకు అదిపతి తల కిందుగా
17. ఋషి

## అడ్డం

3. శ్రీ రాముని తమ్ముడు
4. తెలుగు అక్షరమాల
5. కత్తి
7. ప్రధమా విభక్తి
8.. తెలుగు Good Morning
10. పిల్లలు త్రాసే ఆవు .......
11. సంవత్సరము
12. సగం
13. గడ్డి తో పాటు ఆవుతినేది
15. విషము
16. తపస్సు చేస్తే దేవుళ్ళు ఇచ్చేవి
18. క్షీరసాగర మధనంలో వాడిన పర్వతం
19. శ్రీకృష్ణుని చేతిలోని సంగీత సాధనం
20. ......... నిక్షేపాలు



## శుభోదయం -- చంద్రిక విల్లూరి

దట్టంగా కమ్ముకున్న తెల్లని మబ్బులు,

వాటి నుంచి వెచ్చంగా తొంగి చూస్తున్న సూర్యకిరణాలు,

ఉదయించిన సూర్యుని స్పర్శ తో ఓలలాడే పచ్చికబయళ్ళు

గడ్డిపరకల పై సోయగాలు కురిపిస్తున నీటి బిందువులు ,

గమ్యం ఎటొతెలియక పయనించే పక్షులు,

ఏవో నేర్చని రాగాలు ఆలపించే వాటి కిలకిలలు,

చల్లని గాలులకు ఆడుగులోమడుగై నర్తించే మానులు,

తెలియని సంభాషణలు వ్యాసించే వాటి గుసగుసలు,

గుడిలో పలికే మృదుమధురమైన సుప్రబాత స్వరాలూ,

జతగా ఇళ్ళల్లో మ్రోగే గంభీరమైన గడియార సంగీతాలు,

పచ్చని తివాచీల పై చిత్రకారుడి కల్లల వాలే,

ముత్యాల ముగ్గులతో అలరించే ప్రతి ఇంటి ముంగిళ్ళు

తోటల నుంచి వచ్చే విరబూసిన పూల పరిమళాలు,

వంటింటి నుంచి జతకలిసేపసంద్దైన కాఫీ గుమగుమలు,

అన్ని కలిసి మరో కొత్త ఉదయాన్ని స్వాగతించగా,

॥శుభోదయం -- చంద్రిక విల్లూరి

## స్నేహమంటే- కడప పద్మ

చల్లటి సుగంధాన్ని పంచే

మంచి గంధంలా

పసితనపు పూదోటలో

జ్ఞాపకాలు పరిమళింపజేసేది

వాన వెలిశాక మెరిసే ఇంద్రధనుస్సులా

ఆలసిన మనసుకు ఆహ్లాదాన్ని ఇచ్చేది

**స్నేహమంటే**

ఎడారి పయనంలో సేదదీర్చే ఒయాసిస్సులా

జీవితపు ఎడారిలో దప్పిక తీర్చేది

ఎండిన బీళ్ళపై కురిసే తొలకరి జల్లులా

కష్టాల కొలిమిలో కాలుతున్నప్పుడు ఊరట నిచ్చేది.

స్నేహమంటే

స్వాతి చినుకు తాకిడికి పుట్టే

స్వచ్ఛమైన ముత్యంలా

కలిసిన మనసుల మధ్య

జనించేది నిర్మలమైన చెలిమి

అంతరాలు వేరైనా

అంతరంగాలు ఒకటిగా

ఆనందమే కాదు ఆవేదన కూడా

పంచుకొనేది అసలైన స్నేహమంటే

COUNTRY FINANCIAL®

AUTO | HOME | LIFE | BUSINESS | RETIREMENT

Insurance and Financial Services
21540 30th Dr. SE
Bothell, WA 98021
Phone: 425-488-8770

Young Kwon 425-233-2079
Chris Hamilton 425-275-7435
Tracy Zelenka 206-303-9963

www.simpliful.com
We offer a wide range of uniquely designed traditional jewelry, fashion jewelry and handmade jewelry.
Visit our home-based boutique by appointment.
Free shipping for order value >$50.


Terracotta Jewelry


Traditional Jewelry


Silk thread Jewelry


Oxidized Jewelry


Fashion Jewelry


Paper quill Jewelry

E-mail: mailsimpliful@gmail.com
Contact: Jayshree Palani 425-951-9075
Anitha Suresh 425-326-2054

# మాతృత్వం ... అమ్మ తత్త్వం

అమ్మవారిని ఆరాధించడం అందరం చేసేదే. అయితే ఆ ఆరాధనలో ఆంతర్యం తెలిసినది కొందరికే. భగవంతుడిని స్మరించడం వెనుక ఆంతర్యం ఆ దైవాన్ని మన మనసులో నిలుపుకొనే ఒక ప్రయత్నమే. అలాంటి శుద్ధ చైతన్య భావనకు అమ్మ ఎప్పడూ సంతసిస్తుంది. ఆ అమ్మ వారి యొక్క ఆరాధనకు పూర్వ జన్మ సుకృతం కూడా తోడుండాలి అని మనకు శంకర భగవత్పాదుల వారు సౌందర్యలహరిలో తెలియ చేస్తారు.

అమ్మవారిని మనం భవానీ, భావనా గమ్యా, భవారణ్య కుఠారికా అని మనకు అమ్మవారి సహస్ర నామములు తెలియ చేస్తాయి దీని ఆంతర్యం చాలా విశేషమైనది. "భవ" శబ్దమునకు మహాదేవుడు, సంసారము, మన్మధుడు అనే అర్థములు కనపడతాయి. దేవీపురాణ నిర్వచనాధ్యాయమందు ఈ వివరణ మనకు కనపడుతుంది. భవునకు భార్యగా భవాని అవ్వడం ఒక అర్థం ఐతే, ఈమె ఆరాధన వల్ల సంసారమున తరింపచేయబడడము, మన్మధుని జీవింపచేయునది అనే అర్థములు కూడా మనకు గోచరమవుతున్నాయి.

"భావనా అగమ్య లేక భావనా గమ్యా" అనే నామము రెండు విధములుగా గోచరమౌతుంది. అమ్మ వారిని భావన మాత్రమే కాక వేదవిహిత కర్మ అనుష్టానము చేత అమ్మ తెలియనగు చున్నది. నిశ్చల భక్తిని అమ్మ నామ స్మరణయే తప: ఫలితమునుసైతము ఇస్తున్నది. ఆభావ జనిత భావన ఇక్కడ ముఖ్య పాత్ర పోషిస్తున్నది. అమ్మ వారి తత్త్వము నిరాకార స్థితిని సూచించిననూ ఉపాసనా స్థితిలో చిత్తశుద్ధికున్న ప్రాధాన్యత ఇక్కడ తెలియనగుచున్నది. "భవారణ్య కుఠారికా" అనే నామమువల్ల ఉపాసనా స్థితిలో నిష్కళంక స్థితికి చేర్చే మానసిక చాంచల్యముకు కారణమైన ఈ సంసారమనే అడవికి అమ్మ వారు ఒక గొడ్డలి వంటిది. ఇది చదవగానే అందరూ సంసార ఝంఝాటనము ఇబ్బంది అనే ఒక ఆలోచనకు వచ్చేస్తారు. ఐతే అమ్మ వారి నామము అడవి అని సంబోధించుటలో ఆంతర్యము ఒక వనము అడవిగా మారడానికి కారణము అక్కడ మొలచిన వివిధములైన చిన్న చిన్న మొక్కలు. అడవి నందు ఒక్కటే వృక్షం ఉండదు అట్లే ఈ సంసారమనే అడవిలో అనునిత్యము ఉత్పన్న మయ్యే ఎన్నో సమస్యలు, ఎన్నో ఆలోచనలు అమ్మవారి ఆరాధనకు చేసే సాధనా మార్గమునకు అడ్డంకి గా మారుతుంది. అట్టి స్థితిలో జీవుడి సాధనా ప్రయాణము బహు కష్టసాధ్యమౌతుంది. అలాంటి వారికి అమ్మ యొక్క ఆశ్రయము ఒక రక్షణగా మారి అలాంటి ఒక అడవికి గొడ్డలి వలె అమ్మ నామము అమ్మ ఉపాసన వారికి మార్గోపదేశము చేసి నడిపిస్తుంది.

ఈ విధముగా అమ్మ వారిని భక్తితో భావన చేసిన వారిని అమ్మ తన అపార మాతృత్వ కరుణతో అక్కున చేర్చు కుంటుందని నిస్సందేహముగా చెప్పవచ్చు.

శ్రీమాత్రే నమః: సూర్యకిరణ్ మల్లాది



## నేను ...... అమ్మని - పార్వతి సుమన్



నీ గుండె చప్పుడుకి నా గుండె చప్పుడు జత పరిచి ఆనందించే అందమయిన అనుభూతి తో

నీ చిన్ని రూపం అమ్మని పోలునో లేక నాన్నని పోలునో అన్న కుతూహలం తో

నేను అమ్మ అవుతున్న అని తెలిసినప్పట్నించీ నా చిన్న నటి ముచ్చట్లు తెలుసుకోవాలనే ఆలోచనతో

నీ బుజ్జి పాదాలతో మన ఇంటి నిండా కృష్ణ పాదాలు వేస్తావన్న ఆతృత తో

నువ్వు ఈ అందమయిన లోకం లోకి అడుగుపెట్టాక నీ తో ఎలా ఆడుకోవాలో అన్న తపనతో

నీ రాక తో అమ్మ నాన్న అవుతామన్నఆలోచన తో

నీ కోసమే ఎదురు చూడలేక చూస్తున్న ........... నేను ...... అమ్మని

### పిల్లల కోసం శ్లోకాలు : రేణుక, శౌర్య

1. ఆపదాం అపహర్తారం ।
దాతారం సర్వసంపదాం ।
లోకాభిరామం శ్రీరామం ।
భూయోభూయో నమామ్యహం ॥

2. వనమాలీ గదీ శార్ఙ్గీ ।
శంఖీ చక్రీచ నన్దకీ ।
శ్రీ మాన్నారాయణో విష్ణు ః ।
వాసుదేవో అభిరక్షతు ॥

3. శ్రీరామ రామ రామేతి
రమే రామే మనోరమే
సహస్రనామ తత్తుల్యం
రామనామ వరాననే ॥


4. వందే వేదాంత కర్పూర ।
చామీకర కరండకమ్ ।
రామానుజార్య మార్యాణాం ।
చూడామణి మహర్నిశమ్ ! ॥

5. శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ ।
సర్వ విఘ్నోపశాంతయే ।

6. త్వమేవ మాతాచ పితా త్వమేవ ।
త్వమేవ బంధుశ్చ గురుస్త్వమేవ
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ ।
త్వమేవ సర్వం మమ దేవదేవ ॥

### ఉగాది సరదాలు



# రాశి ఫలితములు

## పంచాంగ శ్రవణం

పంచాంగాన్ని వినడాన్ని పంచాంగశ్రవణమని అంటారు.  ఈ రోజున పంచాంగాన్ని విన్నపక్షంలో ఏగ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి ఏయే కష్టనష్టాలు మనకి రాబోతున్నాయో తెలిసి, వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయమార్గాలని ఎన్ను కోగలం. ఎంతగా దైవాన్ని గురించి అనుష్ఠానాన్ని చేస్తే అంత వాక్శుద్ధి జ్యోతిషం చెప్పే వ్యక్తికి లభిస్తుంది కాబట్టి, ఎవరు చక్కని అనుష్ఠానాన్ని నిర్వహిస్తున్నారో తెలిసి (తెలుసుకుని  కాదు) వారివద్దకి వెళ్ళి ఫలితాలని తెలుసుకోవాలి. అలా అనుష్ఠానబలం లేని కొందరు ఫలితాలనిచెప్తున్న కారణంగానే శాస్త్రానికి చెడ్డపేరోస్తోంది. ఇక ఏదైనా కష్టం రాబోతోందని  పంచాంగం చెప్తే దాన్ని ముందు జాగ్రత్త కోస ం చెప్పిన అంశంగానే లెక్కించుకోవాలి తప్ప, అలాగే జరుగుతుందనే దిగులుపడకూడదు.

కొత్తసంవత్సరాన్నందించిన కాలపురుసుడైన శ్రీహరి, ఈ ఉగాదినాడు మనని అనుగ్రహ దృష్టితో చూడగానే మన కష్టాన్నీ, నష్టాన్నీ, దౌర్జన్యాలనీ కవితారూపంలో చెప్తూవుంటే ఆయన విని- ధర్మో రక్షతి రక్షిత : (మీరు ధర్మాన్ని రక్షిస్తే మిమ్మల్ని ఆ ధర్మం రక్షిస్తుంది) అని ఉపదేశించి వెళ్ళిపోతాడు. విజయ సంవత్సరమా! దయ చేసినీ పేరుని సార్థకంచేసుకో !



## మేషరాశి




అశ్విని :1,2,3,4 పాదములు భరణి :1,2,3,4 పాదములు కృత్తిక : 1 పా

ఆదాయం 2, వ్యయం - 8, రాజపూజ్యం - 2, అవమానం - 7

రాహు కేతువులు పంచమ లాభస్థానములందు సంచారము. బృహస్పతి పంచమరాశి యందుండగా

(11-8-16 వరకు) ధనలాభము, పుత్ర మూలక అనందము, సౌఖ్యము కలుగును. ద్రవ్యలాభము, ఐశ్వర్య వృద్ధి. అదృష్టము కలసి వచ్చుట, స్వజన సౌఖ్యం, బంధువుల వలన సుఖము కలుగును. తదుపరి భార్య పుత్రుల వలన విరోధం, మాట పట్టుదలలు, స్వల్ప అనారోగ్యము, అగ్నిభయం, బంధు కలహము కలుగును. శరీర ఆరోగ్యము బాగుండును. చేసే పని యందు నైపుణ్యత ప్రదర్శించుట, పై అధికారుల మన్ననలు, సమిష్టిగా కర్యములను సాధించుట, నాయకత్వ లక్షణములను పదర్శిచుట, కార్యసాధకులు అగుదురు. విద్యార్థులు శ్రమించిన గాని ఉత్తీర్ణులగుట కష్టం వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితములు. సంతానలేమితో బాధపడుచున్నవారికి ఈ సంవత్సరము శుభ ఫలితములుండును. 2017 జనవరి 26 తదుపరి సంవత్సరాంతం సింహరాశిలో గురుసంచార కాలము నుంచి ఫలితములుండును. సమాజములో ముఖ్య వ్యక్తులు మిమ్ములను సందర్శిస్తారు. మీకు శారీరకంగాను, మానసికంగాను మంచి ఆరోగ్యం ఉంటుంది. తీర్థయాత్రలకు మంచి సమయం. ఈ రాశివారికి 9 అదృష్టసంఖ్య 1,2,3,6 తేదీలు, సంఖ్యలు, ఆది, బుధ, గురు, వారములు కలసిన మంచి జరుగును. అనారోగ్య నివారణార్థము ఈశ్వరాభిషేకము, శివారాధన మంచి కలిగించును.

---

## వృషభరాశి




కృత్తిక : 2,3,4 పాదములు రోహిణి : 1,2,3,4 పా. మృగశిర: 1,2 పా

ఆదాయం 11, వ్యయం - 14, రాజపూజ్యం - 4, అవమానం - 7

ఈ రాశివారికి స్థానచలనముచే సుఖలోపము, మాతృవర్గమువారితో విరోధము, గృహనిర్మాణ అవకాశ ములు, ఉన్నయింటిలో మార్పులు, భూ గృహాది స్థిరాస్తులను సంపాదించుట జరుగును. గురుబలముచే కార్యసిద్ధి పుత్రమూలక సుఖం, పిల్లలు విద్యా విషయంలో ముందంజవేయుట వుండును. శని అష్టమరాశి సంచారముచే (26-1-2017 తదుపరి) స్థానచలనము, అనారోగ్య సూచనలు. దేశాంతర ప్రయాణము, ద్రవ్య టనాశనము, భార్యామూలక ధనవ్యయమూ, అనారోగ్యము, వ్యవహార చికాకులు, కష్ట సష్టములు సంప్రాప్తించును. శ్రమించి విద్యార్థులు ఉత్తీర్ణత నొందుతారు. ఈ రాశివారికి అదృష్ట 6 సంఖ్య - 3,4,5,8 తేదీలు, సంఖ్యలు, బుధ, శుక్ర, శనివారములు కలసిన యోగప్రదము. సంవత్సరమంతయూ పతిదినమూ శివదర్శనము, శివాష్టోత్తర, దుర్గాస్తోత్ర పారాయణలు చేసిన మేలు జరుగును.

---


Kavitha Sekar
REALTOR®
Home is where the heart is
Let me help you find your dream home
P: (425) 985 4665
Residential ~ New construction ~ Investments
kavithasekar@kwrealty.com
www.kavithasekar.kwrealty.com
KELLERWILLIAMS. REALTY




**మిధునరాశి**

మృగశిర : 3,4 పాదములు ఆరుద్ర : 1,2,3,4 పా. పునర్వసు : 1,2,3 పా

ఆదాయం 14, వ్యయం - 11, రాజపూజ్యం - 7, అవమానం - 7

వీరికి సంవత్సరమంతయూ గురుబలం లేకపోగా శని, రాహువుల వలన కొంతవరకు మేలు మాత్రము జరుగును. స్థానచలన సూచనలు. మానసిక అందోళనలు, ధనవ్యయమే అయిననూ ధనమునకు లోటురాదు. భూగృహ  నిర్మాణములు ఆగష్టు తదుపరి కలసివచ్చును. గురుడు 3ట సంచారముచే అతిశ్రమ, బంధుజనులతో విరోధమున్నూ, శరీర బాధ,    ఉద్యోగ కార్యము చెడుట. సంవత్సర ప్రారంభమందు మాత్రమే కలుగును (11-08-2016 వరకు).  ధనధాన్యములు వృద్ధి నొందుట, బందువులకు సంతోషము కలిగించుట, స్త్రీ సౌఖ్యము, ఇల్లు కట్టుట వెుదలగు శుభ ఫలములు శనీశ్వరుని షష్ఠస్థాన స్థితిచే           కలుగును (26-01-2017 వరకు).    రాహువు తృతీయ స్థానముననుండుట వలన మర్యాద హాని. శతృవర్గము వల్ల మీ పనులకు ఆటంకము. ధనమును జూదమునకై వాడరాదు. స్పెక్యులేషన్ పనికిరాదు. ఇతరులకు మీరు ఇచ్చిన డబ్బు మీచేతికి అందటం ఆలస్యమవుతుంది. శ్లేష్మ సంబంధ అనారోగ్యం. మిత్రులతో వాగ్వాదం తగదు. అష్టమమందు కేతువు యోగభంగమే అయిననూ గురుని        శుభదృష్టిచే అవరోధములు తొలగును. అధికారుల వలన మాటలు పడుదురు. ఈ రాశివారికి అదృష్ట 5 సంఖ్య 1,3,6, 8 తేదిలు,    సంఖ్యలు, ఆది, గురు, శుక్ర వారములు కలిసిన యోగప్రదములు. వీరు దత్తాత్రేయ పారాయణలు, అశ్వత్థ ప్రదక్షిణలు, గురు ఆరాధనలు చేయుటచే దోషములు తొలగును.

**కర్కాటకరాశి ఫలితములు**



పునర్వసు : 4 పాదము పుష్యమి : 1,2,3,4 పా. అశ్లేష : 1,2,3,4 పా

ఆదాయం 8, వ్యయం - 11, రాజపూజ్యం - 3, అవమానం - 3

సంవత్సరాది నుండి 11-08-2016 వరకు గురుబలము చే ధనాదాయమున్ననూ కుటుంబపరమైన    వ్యయమధికం పై ఆధికారుల మన్నలు, ప్రశంశలు పొందుతారు. మీ కృషికి తగిన ప్రతిఫలం దొరుకుతుంది. సమాజములో మీ పతిష్ఠ  పెరుగుతుంంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి. ఉన్నత విద్యలలో సంతానము రాణిస్తుంది. తరచు స్థానచలనములు సంభవించును.విద్యార్ధులు ఎంత శ్రమించినను ఫలితము సామాన్యము 26-01-2017 వరకు శని సామాన్య బలము,   పుత్రమూలక క్లేశములు,మనఃక్లేశములు. ఈ రాశివారికి 2 అదృష్ట సంఖ్య 4,6,8,9 తేదీలు సంఖ్యలు, ఆది, సోమ, శుక్ర, శనివారములు కలసిన మరింత  యోగదాయకము, శివాభిషేకములు, శివస్తోత్రపారాయణలు, సుబ్రహ్మణ్యారాధన, స్తోత్ర పారాయణ, గురు,

మంగళ, శుక్రవార నియమములు ఆచరించవలెను.

**సింహరాశి ఫలితములు**



మఖ : 1,2,3,4 పాదములు పుబ్బ : 1,2,3,4 పా. ఉత్తర : 1 పాదం

ఆదాయం 11, వ్యయం - 5, రాజపూజ్యం - 6, అవమానం - 3

వీరికి ఈ సంవత్సరము గురుబలము మాత్రము కలదు. గురుబలచే కార్యసిద్ధి, ధనాదాయం, ఆరోగ్యలోపం, ఇంటాబయటా కలహములు, మానసికశాంతి లోపించును. తరచు స్థాన చలనములు, మాతృవంశము వారితో విరోధములు,         ఉండును విద్యార్ధులు ఉత్తీర్ణత సాధింతురు పుత్రమూలక క్షేశము. ఉదర సంబంధమైన స్వల్ప అనారోగ్యం, అజీర్ణం ఉంటుంది.మెడ నరములు నొప్పి,శిరో వేదన ఉంటాయి. నోటిపూత మొదలగు లక్షణములు ఉంటాయి. ఎప్పడు ఏదో ఒక ఆధ్యాత్మిక గ్రంథ పఠనం చేస్తూ ఉంటారు. జ్ఞానాన్ని సంపాదిస్తారు ఉద్యోగులకు ప్రభుత్వ విధానాలు అనుకూలించవు గృహమున ఖర్చు వాతావరణము ఉంటుంది. భూ, గృహదిసేకరణ  ఆలస్యంగా జరుగును. ఈ రాశివారికి1 అదృష్ఠ సంఖ్య.3,4,5,9, సంఖ్యలూ, తేదీలు ఆది, మంగళ, బుధ వారములు కలసిన మరింత యోగము. రాహు, కేతు దోష నివారణకు దుర్గా, పార్వతి, స్తోత్ర పారాయణలు, సుబ్రహ్మణ్యారాధన చేయవలెను.

**కన్యారాశి ఫలితములు**



ఉత్తర : 2,3,4 పాదములు హస్త : 1,2,3,4 పా. చిత్త : 1,2, పా

ఆదాయం 14, వ్యయం - 11, రాజపూజ్యం - 2, అవమానం - 6

వ్యయ గురునిచే సంవత్సర ప్రారంభంలో శుభమూలక ధనవ్యయం. స్థానచలన అనారోగ్య సూచనలు.

సంవత్సరాది నుండి 2017 జనవరి 26 వరకు శని తృతీయరాశి సంచారముచే ధనలాభం. రాహువు వ్యయ సంచారముచే ఆపదలు, ధననష్టం, అనారోగ్యం, కేతువు షష్టరాశి సంచారం సంతోషం, శతృనాశనం గురు, రాహుబలము సామాన్యం. గృహములో శుభకార్యములు, అవివాహితులకు వివాహ ప్రాప్తి సౌఖ్యకరమగు కుటుంబ వాతావరణము, ఆకస్మిక ధనలాభము. అధికారము వృద్ధి యగును. ఉద్యోగ ఉన్నతి కలుగును. సమర్ధత పెరుగును. దూర ప్రయాణములు తప్పనిసరిగా చేయవలసి వస్తుంది. అధ్యాత్మిక క్షేత్రములను సందర్శిస్తారు. ప్రమాదముల నుండి బయటపడతారు. నరముల బలహీనత, నిస్సత్తువ. దైవం పట్ల అచంచల భక్తి విశ్వాసాలు కలిగి విజయం సాధిస్తారు. భార్యకు అనారోగ్యం, జన్మ రాహువు ఉన్నంతకాలం త్రిప్పట సదరు అనారోగ్యం దోష పరిహారార్ధం మినుములు, ఉలవలు దానం చేయునది. గణపతి ఆరాధన మీకు సర్వ కార్యసిద్ధిని కలిగిస్తుంది. ఈ రాశివారికి 5 అదృష్ట సంఖ్య. 1,3,6,8 తేదీలు, సంఖ్యలు ఆది, బుధ, గురు, శనివారములు కలిసిన యోగదాయకము.

---

**తులారాశి ఫలితములు**



చిత్త : 3,4, పాదములు స్వాతి : 1,2,3,4 పా. విశాఖ : 1,2,3 పా


ఆదాయం 11, వ్యయం - 14, రాజపూజ్యం - 5, అవమానం - 6

సంవత్సరాది నుండి ఆగష్టు 11 వరకు గురుబలం కలదు..సంవత్సరాంతములో శని బలము కలదు ధనలాభము, కార్యసిద్ధి, సర్వత్ర విజయము. తదుపరి స్థానచలన సూచనలు, ఆరోగ్య భంగము, శస్త్రచికిత్సలు, రాహుబలముచే అపూర్వ ధన లాభము, సంతోషం. 2017 జనవరి 26 నుండి ఈ రాశివారికి ఏలినాటి శని పూర్తి అగుటచే కొంత శనిబలంచే ధనలాభం. గురుడు వ్యయ సంచారంలో శుభమూలక ధనవ్యయం. చేసే వృత్తిలో స్థిరత్వాన్ని సాధించ లేరు (11-8-2016 తరువాత). అనవసర విషయాలలో శౌర్యము, ప్రతాపము చూపుతారు. స్థిరచిత్తం, ఏకాగ్రత చూపిస్తే మీకు మీరే సాటి. ఆర్థికముగా ముందంజలో ఉంటారు. కాలం కలసివస్తుంది. మీరు తలబెట్టిన ప్రాజెక్టులు పూర్తవుతాయి. వీరికి గ్రహణం వీడిన సమయం. ఆగష్టు 11 తదుపరి స్థానచలన సూచనలు. వివాహము కావలసిన స్త్రీ పురుషులకు శుభములు జరుగును. విదేశీ ప్రయాణములు తటస్థించును.ఈ రాశివారి 6 అదృష్ట సంఖ్య 5,7,9 తేదీలు, సంఖ్యలు, బుధ, శుక్ర, శనివారములు కలసిన మరింత యోగించును. శివునికి అభిషేకములు, దత్తాత్రేయ, శివ స్తోత్ర పారాయణలు ఆచరించవలయును.

---



NEETHA TULURI'S
BOLLY Steps
DANCE ACADEMY



"Unleash your creativity, style and personality through dance""

Bollywood Fusion Classes: Freestyle : Folk : Semi-Classical : HipHop and more..
High quality Annual Recitals Productions (Nachle Shows)

www.facebook.com/BOLLYSTEPS www.BOLLYSTEPS.com
Contact: BOLLYSTEPS@LIVE.COM (425-208-1515)



### వృశ్చికరాశి ఫలితములు

విశాఖ : 4 పా. అనూరాధ : 1,2,3,4 పా. జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

ఆదాయం 2, వ్యయం - 3, రాజపూజ్యం - 1, అవమానం - 2

వీరికి సంవత్సర ప్రారంభము నుండి సంవత్సరాంతము వరకు గురుబలము కలదు. ఏల్నాటిశని జన్మ, కుటుంబ స్థానములలో సంచార దోషం. వీరు గురుబలముచే ఎంతటి కార్యములనైనను పూర్తిచేయగలరు. మానసిక ఆనందం, ధనలాభం, శనిదోషముచే స్థానచలన సూచనలు, ఆరోగ్య లోపం, కుటుంబపోరు, ధననష్టం. ఉద్యోగస్తులకు, అధికారుల ప్రశంస లు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలరు. కేతువు చతుర్థస్థాన సంచారముచే మానసిక విచారం, దుఃఖం, సోదరహాని. అవివాహితులకు వివాహ పాప్తి. గృహ నిర్మాణములు పూర్తియగును. ఆరోగ్య భంగము, త్రిప్పట, అకారణ విరోధములు, మనస్థిమిత ము లేకపోవుట, ఉండును.ఈ రాశివారికి 9 అదృష్ట సంఖ్య. 1,2,3,4 తేదీలు సంఖ్యలు, ఆది సోమ, మంగళ, గురువారములు కలసిన యోగదాయకము. ఈశ్వరునికి తైలాభాషేకం, శనివార నియమాలు పాటించుట, ఆంజనేయ, విష్ణుస్తోత్ర పారాయణ చేసిన మేలు.

### ధనూరాశి ఫలితములు



మూల : 1,2,3,4 పాదములు పూ.షాఢ: 1,2,3,4 పా.ఉ.షాఢ :1పా

ఆదాయం 5, వ్యయం - 14, రాజపూజ్యం - 4, అవమానం - 2

జన్మరాశిలో శని సంచారకాలము (26-01-2017 తదుపరి) దోషము. వీరు గురు బలముచే ఎంతటి కార్యమునైనను విజయవంతముగా పూర్తి చేయగలరు. ఈ కాలంలో ధనలాభం, ఉన్నత అధికారుల ప్రశంస లను పొందెదరు. ఉద్యోగులు లు పై అధికారుల మెప్పు పొందెదరు. ధనలాభము, కార్యసిద్ధి కలుగును, శని వ్యయరాశి సంచార కాలములో స్థానచలన సూచనలు (26-1-2017 వరకు). రాహు కేతువుల ప్రభావము ఈ రాశివారికి అనుకూలము ధన లాభ ములు మానసిక సంతోషము. సోదర మూలకముగా విచారము ఉండును. విద్యార్థులకు ఉత్తమ ఫలితములు ఉండును. అనుక ూల సమయం. అధికారుల ప్రశంసలకు పాత్రులగుదురు. అవివాహితులకు వివాహమగును. తలపెట్టిన గృహ నిర్మాణములను పూర్తి చేయుదురు. స్థానభంగ సూచనలుండును. అకారణ విరోధములు, బంధు మిత్ర ద్వేషములు, మనస్థిమితము లేకపోవుట యుండును. ఈ రాశివారికి 3 అదృష్ట సంఖ్య.1,2,5,9 తేదీలు సంఖ్యలు, ఆది, బుధ, గురువారాలు కలసిన యోగకారకములు శనిదోష నివారణకు ఈశ్వరాభిషేకములు, శనివారంము.నియమములు, ఆంజనేయ, విష్ణు స్తోత్ర పారాయణలు వందపల్లిలో శనైశ్చరునికి తైలాభిషేకము చేసిన మేలు కలుగును.



### మకరరాశి ఫలితములు

ఉత్తరాషాఢ : 2,34 పాదములు శ్రవణం : 1,2,3,4 పా. ధనిష్ఠ : 1,2 పా

ఆదాయం 8, వ్యయం - 8, రాజపూజ్యం - 7, అవమానం - 2

గురుని అష్టమ రాశి సంచారముచే సంవత్సర ప్రారంభము నుండి ఆగష్టు 11 వరకు స్థాన చలనములు, ధననష్టం, ఆరోగ్య భంగం, తదుపరి భాగ్యస్థాన సంచారముచే ఆయురారోగ్యములు, ధనలాభం, దైవదర్శనం, ధర్మ కార్యాచరణ యందు ఆసక్తి, శని లాభస్థాన సంచార కాలములో (26-1-2017 వరకు) శుభకార్యచరణములు, భూ ప్రాప్తి, అపూర్వ వస్తు సం గ్రహము ఉండును. వ్యయ సంచార కాలములో ధననష్టం స్థానచలన సూచనలు మానసిక విచారం ఉండును. కేతువు ధనస్థాన సంచారములో కుటుంబ కలహములు, ధననష్టము. ఆగష్టు 11 తదుపరి గురుబలము - మరియు సంవత్సర ప్రారంభము నుం డి 2017 జనవరి 26 వరకు శనిబలముచే విద్యార్థులు మంచి ఫలితములను సాధింతురు. ఏ రంగములో వ్యవహరించువారి ైనను కాలము కలసి వచ్చి ధనార్జన చేయుదురు. యత్న కార్యసిద్ధి, శరీర సౌఖ్యము, ఆరోగ్యము కలుగును, తల్లికి, మాతృవర్గము

వారికి ఆనందము, సంతోషము, ధన ధాన్యములు అభివృద్ధి పొందుట, స్వబుద్ధిచే ఉపక్రమించబడిన కార్యములు సిద్ధించుట కలుగును. ధైర్యము, మనోనిబ్బరము కలుగును. రాహు, కేతువుల దోష స్థాన సంచారము కొంత ధన నష్టము, ఆరోగ్య భంగము కలిగించును. ఈ రాశివారికి 8 అదృష్ట సంఖ్య. 3,5,6,7,8 తేదీలు, సంఖ్యలు సోమ, మంగళ, శుక్రవారములు కలసిన యోగదాయకములు . సుబ్రహ్మణ్య ఆరాధన, స్తోత్ర పారాయణ, పార్వతీ ఆరాధన, చండీ సప్తశతి పారాయణలు ఆచరించిన మేలు కలుగును.

## కుంభరాశి ఫలితములు



ధనిష్ఠ : 3,4 పా. శతభిషం : 1,2,3,4 పా పూర్వాభాద్ర : 1,2,3, పాదములు

ఆదాయం 8, వ్యయం - 8, రాజపూజ్యం - 3, అవమానం - 5

వీరికి సంవత్సరాది నుండి ఆగష్టు 11 వరకు గురుబలము సామాన్యం తదుపరి మిక్కిలి దోషము, ఆరోగ్య లోపం, స్థానచలన సూచనలు, ధననష్టం ఇంటాబయటా విరోధములు. ఆకారణ కలహాలు, శని రాజ్యస్థాన సంచారం, కార్యనాశనం, మనోవ్యాకులం, గృహనిర్మాణము, భూ సేకరణకు చేయు ప్రయత్నములు ఫలించవు. శ్రమకు తగ్గ ఫలితము దక్కుట కష్టము, ఉద్యోగులు శ్రమపడినా పై అధికారులచే మాటలు పడుట. కాని చతురతతో నిర్వహణ సామర్థ్యము పెరుగును. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తరచు పాల్గొంటారు.ఆర్థిక లావాదేవీలను చక్కగా నడపగలరు. ద్వితీయార్థంలో ముఖకళ తప్పినట్లుంటుంది. నరఘోష ెఎరిగినా జయించగలరు. గృహమున ఆనందకర వాతావరణం వృత్తి విషయాల్లో ఇబ్బందులెదురైనా పట్టుదలతో నెగ్గుకు రాగలరు. 2017 పారంభము నుండి గత కాలములో నిలచిన కార్యములన్నియు సిద్ధించుట, శారీరక, మానసిక ఆరోగ్యము, ద్రవ్యలాభము, స్త్రీ, పుత్రసుఖ వర్ధనం, ఇష్ట కార్యసిద్ధి మనోనిర్మలత్వం కలుగును. తరచు భార్యా పుత్రులతో జగడము, రోగబాధ, కుటుంబమును వదలి విదేశములందు సంచరించుట, త్రిప్పట, వ్యర్థముగా రాకపోకలు సాగించుట, కోపము, శిరోవేదన, అగ్నిభయం, నరముల నిస్సత్తువ కలుగును. ఈ రాశివారికి 8 అదృష్ట సంఖ్య 2,3,6,9 తేదీలు, సంఖ్యలు మంగళ, శుక్ర, సోమవారాలు కలసిన మరింత మేలు. శివాభిషేకములు, దత్తాత్రేయ స్తోత్రపారాయణ, గురువార నియమములు ఆచరించవలెను.

## మీనరాశి ఫలితములు



పూర్వాభాద్ర : 4పా.ఉ.భాద్ర : 1,2,3,4 పా రేవతి : 1,2,3,4 పాదములు

ఆదాయం 5, వ్యయం - 14, రాజపూజ్యం - 6, అవమానం - 5

వీరికి ఆగష్టు 11 తదుపరి గురు బలము కలదు. శని భాగ్యస్థాన సంచారముతో కొంత సౌఖ్యము.
రాహువు షష్ఠ స్థాన సంచారం సౌఖ్యం, శతృనాశనం. కేతువు వ్యయస్థాన సంచారం క్లేశములు, వీరికి ఆగష్టు 11 తదుపరి సకల కార్యజయం, శతృనాశనం, గొప్పవారి సన్నిహితత్వము కలుగును. వీరికి గురు, రాహు బలములు ఉండుటచే సకల కార్య విజయము. పెద్దవారి మన్ననలను పొందుట, అవివాహితులకు వివాహ ప్రాప్తి కళత్ర సౌఖ్యము. శని భాగ్యస్థాన సంచారం వలన స్థానచలన సూచనలు, అనవసర ధనవ్యయం. విద్యార్థులకు సానుకూల ఫలితములు. గృహమున వృత్తి, ఉద్యోగాదులలో అధిక శ్రమ, త్రిప్పట, ప్రయాణములు, అలసట, అకాల భోజనము తద్వారా అనారోగ్యం. రత్నములు మూలకముగా ధనప్రాప్తి.ఉద్యోగములో జగడములు సంభవించను ఉద్యోగులకు ఆదాయమున్ననూ లెక్కకు మించి ఖర్చులు. గృహోపకరణ వస్తువులు కొనుగోలు చేస్తారు.వాక్చాతుర్యము, తార్కిక సంభాషణలు, విజ్ఞాన విషయముల యందు శ్రద్ధ చూపి ఫలితములు సాధిస్తారు.ఈ రాశివారికి 3 అదృష్ట సంఖ్య 1,2,5,9 తేదీలు, సంఖ్యలు, ఆది, సోమ, గురు, వారములు కలసిన మరింత మేలు. శనిదోష నివారణకు శివాభిషేకం, శివ ఆంజనేయ స్తోత్ర పారాయణలు, శనివార నియమములు, పాటించిన దోష నివారణ యగును.



**Bharti Kamran**

AGENT

New York Life Insurance Company
10885 NE 4th Street, Suite 1400
Bellevue, WA 98004
Bus. 425-462-4800
Fax. 425-462-4816
Cell: 206-310-8102

E-mail: bkamran@ft.newyorklife.com

NEW YORK LIFE

# Life Insurance


## Retirement Planning

- College Funding
- Mortgage Protection
- Life Insurance
- Funding for IRA, SEPs, 401(k)s, Pensions
- Estate Conservation
- Business Planning
- Funding for Buy-Sell Agreements
- Disability Income Insurance*
- Fixed Immediate & Defferred Annuities**.

NEW YORK LIFE OFFERS A VARIETY OF LIFE INSURANCE AND FINANCIAL PRODUCTS

** Products available through one or more carriers not affiliated with New York Life, dependent on carriers authorization and product availabily in your state or locality.
Issued by New York Life Insurance and Annuity Corporation (A Delaware Corporation)

# తెనాలి తెలివి - బిందు



తెనాలి రామలింగడు శ్రీ కృష్ణదేవరాయులా కొలువు లో అష్టదిగ్గజాలలో ఒక్కరు.అతడు చాలా తెలివైనవాడు అ రోజుల్లో  విజయనగరంలో దొంగల బాద ఎక్కువగా ఉండెది. ఒక రోజు అ ఊరి గ్రామపెద్దలంతా ఒక చోటా చేరి తెనాలి తెలివిని పొగడసగారు అటువైపు వెళ్లుతున్నా దొంగ వారి మాటలు విని ఎలగైన రామలింగడి ఇంటిలో దొంగతనం చేసి తను రామలింగడి కన్నా తెలివిగలవడిని అనిపించుకొవాలని అనుకున్నాడు అంతట ఒక రాత్రి పుట ఎవరు లేని సమాయం చూసి ఎలగోల రామలింగడి ఇంటిలొ దూరి అందరు నిద్ర పొతున్న సమయం చూసి దొంగతనం చెద్ధం అనుకుని అటక పై దాక్కున్నాడు ఇలా వుండగా గుడికి వెల్లి వచ్చిన తెనాలి దంపతులు బోజనానికి కుర్చునారు అప్పుడు అక్కడ వెలుగుతున్న దీపం కాంతి వల్ల అటక పై వున్న దొంగ నీడ గోడ పై పడింది. అంతట రామలింగడు దొంగను గ్రహించి తన భార్యతో ఇలా చెప్పసాగడు ఎమొయ్ నీకు కొడుకు పుట్టి వాడీకి "శంకరా" అని పేరు పెడితె వాడు మన ఇంటి బయట ఆడుతుంటె ఎమని పిలుస్తావు అని అడిగడు అప్పుడు తన భార్య "శంకర" అని పిలుస్తాను అని చెప్పంది అప్పుడు మళ్ళీ రామలింగడు నీ కొడుకు వీధిలోకి వెల్లి ఆడుతుంటే ఎమని పిలుస్తావు అని అడిగడు అప్పుడు తన భార్య "ఒరే శంకరా" అని గట్టి గా మూడు సార్లు అరిచింది అదె సమయంలో అటుగా వెల్లుతున్న అ వీధి కాపాలాదారి రామలింగడి భార్య అరుపు విని పరుగు పరుగునా వచ్చి తలుపు తట్టాడు అంతట రామలింగడు తలుపు తెరచి అటకపై ఉన్న దొంగని అప్పగించడు ఇది అంతచుసినా తెనాలి భార్య తన భర్త తెలివికి నివ్వరపొయింది ఇది చూసిన దొంగ తెనాలి తెలివికి విస్తుపొయి రామలింగడి తెలివి మెచ్చుకొని కాపాలదారికి లొంగిపొయాడు.అప్పుడు తెనాలి తన భార్యతో కాపాలదారి పేరు "శంకరా" అని అందుకె కథలొ కొడుకుకి "శంకర" అని పేరుపెట్టాను అని చెప్పి




Music
RADIO GEETAM
Mana Voice... Mana Radio...
Celebrity shows!!!
Interesting topics
Contests
www.Radiogeetam.com
ON AIR
DO YOU WANNA BE NEXT RADIO STAR ?
RJ HUNT IS ON APPLY NOW
Admin@RadioGeetam.com







Suveen Vuppala

**HomeSmart Advisors Eastside**

Serving new home buyers/investors in Seattle area for the last nine years

Helping you find your way home.



Bellevue : Redmond : Kirkland : Bothell

If you are looking to buy a home in the Eastside or Greater Seattle area, I can help you achieve that dream.
Successfully closed hundreds of homes in the Puget Sound area for the last nine years.
**Call or email for special incentives and commission credits.**

Issaquah : Sammamish : Renton

**Suveen Vuppala** **E-mail : suveenv@gmail.com** **Phone | 425-445-4604**